


# ఊసు

తెల తెలవారుతోంది. గంప చంక పెట్టుకొని చెల్లి బుడ్డి కొర్రపల్లె ఊరుదాటి అడవి లో ప్రవేశించింది. వన మంతా వేసవి పూల వాసనలతో గుబాళిస్తోంది.

చెల్లి బుడ్డి అల్లి చెట్టుక్రింద ఆగి, విర బూసిన పూలను చూస్తూ నవ్వుతూ పూలతో నిండివున్న కొమ్మను విరిసింది. కొమ్మనిండా నీలిరంగు పూలు...కమ్మని వాసన! ఆమె ఒకసారి ఒళ్ళు విరుచుకొని, తీర్చిదిద్దిన తన



ంగసౌష్ఠవం చూచుకొని, సజీవంగా, సహజంగా సిగ్గుపడింది.

రాత్రంతా చిటారు కొమ్మమీద విశ్రమించిన కారుకోడి 'కొక్కొరోకో' అనిసన్నగ మధురంగా కూసి, రెపరెపమంటూ కొమ్మమీదనించి క్రిందికి దిగి, చెల్లి బుడ్డికి అల్లంత దూరంలో నడిచిపోయింది. ఆ కొండ కోడి పుంజును చూచి ఆమె ముచ్చట పడ్డది.

ప్రకృతి మనస్సును మాయచేస్తుంది. ఆ మాయలో వాస్తవిక దృశ్యాల రూపాలు మారినట్లనిపిస్తాయి. ఆ సుప్రభాతాన్ని చెల్లి బుడ్డి ప్రకృతిమాయలో పడ్డది.

అల్లిపూలు తల్లో ముడుచుకొని...ఆమె ముందుకు సాగిపోయింది...చెట్లన్నీ ఆకులు రాల్చి, చిగుళ్లు తొడుగుతున్నాయి. వసంత ఋతువు తన శోభను అప్పుడే విప్పుతోంది.

చెల్లి బుడ్డి పదేనిమిదేళ్ల కోయ సుందరి. చామనఛాయ! తీర్చిదిద్దిన ముఖం! చక్కని అంగసౌష్ఠవం! కళ్లలో గొప్ప ఆకర్షణ... గులాబీరంగు చీర కట్టుకొని గోచీ పెట్టుకొని ఆమె చకచక నడుస్తూవుంటే వనదేవతలా వుంది!

అరమైలు దూరం నడిచి, ఫారెస్టు రోడ్డు ఎక్కుతుండగా ఆమెకేదో హోరు వినిపించింది టక్కున ఆగి ఏదో కారు వస్తోందని ఆమె గ్రహించింది. ఆమెకు కారంటే భయం! ఏమి చేయాలో ఆమెకు తోచలేదు. అంతలోనే రయ్యిమంటూ వస్తున్న జీపుకారు కనిపించింది. ఆమె కంగారుగా రోడ్డుకడ్డం పరుగెత్తి, రోడ్డు దాటుతుండగా, గొప్పగిలి తూలి బోర్లాపడింది!

జీపు కీచుమంటూ ఆగిపోయింది. డ్రైవింగు సీటులోనించి, కుమార్ క్రిందికి దూకి చిన్న పరుగులో వెళ్లి చెల్లి బుడ్డిని లేవదీసి "దెబ్బ తగిలిందా?" అన్నాడు ఆప్యాయంగా.

"లేదు బాబూ...చెదిరితేనేమో?" అన్నది ఆమె.

ఆమె మోకాలిచిప్ప కొట్టుకొనిపోయి నెత్తురు కారుతోంది. కుమార్ దూరముగా పడిన గంపను తెచ్చి ఆమె కందిస్తూ, నెత్తురు కారుతున్న కాలుకేసి చూచి, "అయ్యో! పెద్ద దెబ్బే తగిలింది! [illegible]!" అని [illegible].

కుమార్ తన కండువాని మోకాలికి కట్టు కడుతుంటే చెల్లి బుడ్డి వింతగా అతన్ని చూస్తూ వుండిపోయింది.

"అడవిలోని పెద్దపులి చిరుతపులి నిన్ను చూచి దూరంగా తప్పుకొంటాయి కదూ? అలాగే కారుకూడా నిన్ను చూచి ప్రక్కకు తప్పుకొంటుంది. అనవసరంగా కారును చూచి బెదిరి దెబ్బ తగిలించుకోమాకు!" అని ఆయన నవ్వి కారెక్కి స్టార్టుచేసి ముందుకు పోనిచ్చాడు!

చాలసేపటికి చెల్లి బుడ్డికి కాలు నొప్పి తెలిసింది. అప్పటివరకు ఆమె ఆయన్నిగురించే ఆలోచిస్తున్నది. ఆయన స్పర్శవల్ల కలిగిన గిలిగింత ఆమెకు పారవశ్యం కలిగించాయి.

చెల్లి బుడ్డి నెమ్మదిగా వాస్తవికానికి వచ్చింది! అప్పటికి ప్రొద్దుపొడిచింది! అడవంతా వెలుగునీడలతో, అల్లారుముద్దుగా వుంది! ఆమె గబగబానడిచి, ఇప్ప చెట్టు దగ్గరకు చేరుకొన్నది! ఆ చెట్టుక్రిందరాలిన ఇప్పపూవు ఏరడం మొదలు పెట్టింది! ఆమెలో కలిగిన పరధ్యాన్నమింకా పూర్తిగా తొలిగిపోలేదు! ఒక్కొక్క సంఘటన తాలూకు దృశ్యం మనస్సులో గాఢంగా హత్తుకు పోతుంది.

ఆమె ఆచెట్టుక్రింద రాలినపూలు ఏరుకొని, మరో ఇప్పచెట్టుదగ్గరకు వెళ్లింది! ఆమె బుట్టనిండా ఇప్పపూవులు ఏరుకొనేటప్పటికి బాగా ప్రొద్దెక్కింది. యీలోపల ఆమె పదిచెట్లు తిరిగింది! అడవిలో కాసే పూవు, కాయ, పండు, అన్నీ అడవుల్లో నివసించే ప్రతి జీవరాశికీ చెందుతుంది! ఈ ఇప్పపూవు పశువులు జంతువులు కూడ ప్రీతిగా తింటాయి!

చెల్లి బుడ్డి తిరిగి వచ్చేటప్పటికి పల్లె కొత్త సందడిగావున్నది. ఆమెను ఇందాక ఢీ కొట్టినకారు వాళ్లింటిదగ్గరగావున్న కొండ మామిడిచెట్టు క్రిందవుంది! ఆ చెట్టుక్రింద వేసిన డేరాముందు మంచంమీద ఆమెదెబ్బకు కట్టుకట్టిన ఆయన, కూర్చొనివున్నాడు! ఆయనవెంట కారులో వచ్చినవాళ్లు గ్రామస్థులకు సూదిమందు వేస్తున్నారు! ఆమె తండ్రి ఆయనతో ఏదో మాట్లాడుతున్నాడు!

ఆయన్ని చూడగానే చెల్లి బుడ్డి గుండె వేగంగా కొట్టుకొంది! ఆమె నెమ్మది నెమ్మదిగా ఇంట్లోకి వెళ్లింది! దొడ్లో కర్రరోట్లో కొండ జొన్నలు దంచుతున్న మల్లమ్మ కూతురికేసిచూచి "ఇంత పొద్దెక్కిందేమో?" అని వెంటనే "ఆ కట్టేమిటి?" అన్నది.

"అదో! ఆచెట్టుక్రింద ఆగిన కారును అడవిలో చూచి బెదిరితేనేమో దెబ్బతగిలింది. ఆయన కట్టువేశారు!" అన్నది చెల్లి బుడ్డి కళ్లంమీద ఇప్పపూవు ఆరబోస్తూ!

మల్లమ్మ కూతురికేసోసారి చూచి కొండ జొన్నలు దంచుకోవడం మొదలుపెట్టింది! చెల్లి బుడ్డి ఇప్పపూవు ఆరబోసి...తల్లికి సాయం వెళ్లింది!

* * *

"బాబు బాగాముదిరిపోయిన కోయ జబ్బు కూడా యీ సూదిమందుతోనే నయమౌతుందా?" అని గోగిరెడ్డి డాక్టర్ కుమార్ని ప్రశ్నించాడు.

"తప్పకుండా నయమైపోతుంది! అయితే ఒక విషయం...కోయజబ్బువల్ల మోకాలి ఎముకగాని, మోచేయి ఎముకగాని, పాడైపోయిందనుకో...అలాంటిరోగికి సూదిమందు వేయడంవల్ల, కోయజబ్బు నయమైపోతుందికానీ, ఆ ఎముకమాత్రం...వక్రంగానే వుండిపోతుంది!

"బాబు మీ కోయరాజ్యంలోని అందరికీ సూదిమందు వేస్తారా?" అన్నాడు.

"ఆ! ప్రతిపల్లెకువెళ్లి కోయజబ్బు వున్నవాళ్లకు సూదిమందు వేస్తాము! మాలాంటి జట్లు చాల పనిచేస్తున్నాయి! మళ్ళా ఒక సంవత్సరము తరువాత వచ్చి, యీసారి మిగిలిపోయిన వాళ్లెవరైనా వుంటే, సూదిమందు వేస్తాము! ప్రపంచ ఆరోగ్య శాఖవారి సహాయంవల్ల యీ వుద్యమం నడపబడుతోంది!" అన్నాడు కుమార్.

జోగిరెడ్డి అర్థంచేసికొంటు వింటున్నాడు! అతను ఆవూరి పెత్తనదారు! అతనిమాట గ్రామస్థులంతా శిరసావహిస్తారు! చెల్లిబుడ్డి అతనికి ఏకైకపుత్రిక!

గ్రామంలో కోయజబ్బు వున్నవాళ్లకు, సూదిమందు వేయడం పూర్తి అయ్యేటప్పటికి పన్నెండు గంటలయ్యింది! కుమార్ అతని సహచరులు...స్నానాలు చేసి భోజనాలు చేయడం పూర్తి చేసేటప్పటికి ఒంటిగంట దాటింది!

ఒకగంటసేపు విశ్రమించిన తరువాత రాజు జోగిరెడ్డిని పిలిపించి, నలుగురి కోయవాళ్లను సహాయం తీసికొని, ఇద్దరు ఇనస్పెక్టర్సుతో కలసి మారాయగూడెం వెళ్లిపోయారు!

మారాయగూడెం గుట్టలమీద వున్నది! అక్కడకు జీపువెళ్లే దారిలేదు! ఐతే డాక్టర్ కుమార్ అంతదూరం నడవలేక వెళ్లడం మానలేదు!

అతనికి వేట అంటే చాలసరదా! కొర్నపల్లె దగ్గర మంచివేట అవుతుంది! అందువల్ల రాజును తక్కిన వాళ్లను మారాయగూడెం పంపించి అతను కొర్నపల్లెలో వుండిపోయాడు!

చెల్లిబుడ్డికి మధ్యాహ్నం గటక (జొన్నపిండితో తయారు చేసిన జావవంటిది) సహించలేదు! ఏవేవో తీయని తలపులతో ఆమె మనస్సంతా నిండిపోయింది! కొండ మామిడిచెట్టు క్రింద గుడారం ముందు వెదురు మంచంమీద కూర్చొని చదువుకొంటున్న కుమార్ ని మాటిమాటికి చూడాలనే కోరికను ఆమె ఆపుకోలేక పోతోంది!

కొంత ప్రొద్దువాలిన తరువాత కుమార్ తుపాకి తీసికొని అడవికి వెళ్లడం చెల్లిబుడ్డి చూచింది! ఆయనతో ఆమెతండ్రి తోడు వెళ్లాడు!

కుమార్ వెళ్లిన తరువాత చెల్లిబుడ్డి మనసు అబాధతో నిండిపోయింది. దేనికో చా ప్రియమైన దానిని పోగొట్టుకొన్న అనుభవం

# ఔను

తృప్తి ఆమెలో అణువణువుకు వ్యాపించింది.

"ఇప్ప పక్కు ఏరుకోవడం మానుకొంటివా అన్న మల్లమ్మ హెచ్చరిక ఆలకించి చెల్లిబుడ్డి "ఇదో పోతున్నా" అనిలేచి గంప ఏరుకొని అడవికి బయలుదేరింది!

కోయ లందరూ, ఇప్పపూవు ఏరుకొని ఎండబెట్టి అమ్ముకొంటారు! ఒక్కొక్క కుటుంబము అడివిలోని కొన్ని ఇప్పచెట్ల దగ్గర శుభ్రంచేసికొని, ఆచెట్ల క్రింద రాలిన పూవు ఏరుకొంటారు! ఒకరు ఏరుకొంటున్న చెట్టు దగ్గర రాలిన పూలకోసం మరొకరు ఆశపడరు! అది వాళ్ల కట్టుబాటు!

చెల్లిబుడ్డి మొదటిచెట్టు దగ్గరకు చేరుకొనేటప్పటికి ఎండకొంత తగ్గింది! ఆమె గంప క్రిందపెట్టి పూవు ఏరి అందులోనింపుతోంది! కానీ ఆమె ఆలోచనలన్నీ కుమార్ మీదే వున్నయి! ఉదయం అతను కట్టిన కట్టును ఒకసారి తడిమిచూచుకొని, అతని స్పర్శవల్ల కలిగిన అనుభూతి తాలూకు జ్ఞాపకాన్ని తలుచుకొని మురిసిపోయింది!

చెల్లిబుడ్డి వరసగా నాలుగు చెట్లక్రింద రాలిన పూవు ఏరుకొని, ఐదో చెట్టుక్రిందకి వెళ్లి గంపదించుకొని, పువ్వు ఏరుకొంటోంది.

కొంత దూరంలో మండలు అడ్డుపెట్టిన 'మాటు'లోంచి లేచినకుమార్ "నావేటంతా పాడుచేశావు" అన్నాడు నవ్వుతూ!

ఆమె త్రుళ్లిపడి కుమార్ నిచూచి "మీరిక్కడున్నారా?" అన్నది అప్రయత్నంగా. వెంటనే ఆమె ముఖం వికసించింది!

"నీకోసమే మాటువేసికొనికూర్చున్నాను" అన్నాడు కుమార్ ఆమెను సమీపిస్తూ!

"మాటులో చిక్కుపడితిని" అని ఆమె ఇప్పపూవు ఏరడం మానేసి, సిగ్గుపడింది.

కుమార్ ఇప్పపూవు ఏరి ఆమె గంపలో వేయసాగాడు! ఆమె అతన్ని గమనిస్తూ నిల్చొన్నది.

"నీ కాలినొప్పి పోయిందా?" అన్నాడు కుమార్.

"ఆ" అన్నది చిరునవ్వుతో.

"కుమార్ నవ్వుతూ "నీ పేరేమిటి?" అని అడిగాడు.

"చెల్లమ్మ" అన్నది.

"అదేం పేరు? బాగుండలేదు! పువ్వు అంటే నీ అందానికి తగిన పేరై వుండేది!" అన్నాడు.

"నాదేం అందంలెండి!" అన్నది చెల్లమ్మ.

"నీకెలా తెలుస్తుంది" అన్నాడామె కళ్లలోనికి చూస్తూ...

ఆమె సిగ్గుపడి తలవంచుకొంది......

ఆ ఇప్పచెట్టుక్రింద రాలినపూలు ఏరడం పూర్తి అయ్యాక ఇద్దరు కలసి మరోచెట్టు దగ్గరకు వెళ్లారు.

"నేను ఏరుకొంటాను లెండి. మీకెందుకు కష్టం!" అన్నది చెల్లమ్మ.

ప్రపంచములోని స్త్రీలంతా ఒక్కటే. పురుషుడు కష్టపడుతుంటే సహించలేరు అనుకొన్నాడు కుమార్!

కుమార్ ని వంటరిగా ఒదిలేసి, తనతండ్రి కల్లు త్రాగడానికి వెళ్లిపోయాడన్నమాట పాపం ఆయన దారితప్పిపోతే ఏమయ్యేదో నని ఆలోచిస్తున్నది చెల్లమ్మ!

పరధ్యానంతో ఇప్పపూవు ఏరుతూ ఒకరి నొకరు ఢీకొన్నారు! ఇద్దరు నవ్వుకొన్నారు. కుమార్ "నేనంటే నీకు ఇష్టమేనా?" అన్నాడు.

ఆమె తల ఆడించి సిగ్గుపడింది.! కుమార్ ఆనందంతో ఉక్కిరి బిక్కిరి అయ్యాడు.

ఒక నిమిషం తరువాత "గంగమ్మతల్లి! మొక్కివద్దాం" అన్నది చెల్లమ్మ.

"గంగమ్మ మీ దేవతా?" అన్నాడు.

"ఔను!"

"ఐతే సరి!" అన్నాడు!

ఆమె చేయిపట్టుకొని, ఇద్దరు ఆనందంతో తేలిపోతు చిన్నగుట్ట ఎక్కి, పెద్ద బండమీద నడుస్తున్నారు! కొంత దూరంలో వున్న రాతివిగ్రహాన్ని చూపించి "అదిగో గంగమ్మ తల్లి" అన్నది చెల్లమ్మ!

## రచయితలకు విజ్ఞప్తి

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురణార్థం కథలు గేయాలు చిత్రాలు మున్నగునవి పంపేవారు ఈ దిగువ పేర్కొన్న అంశాలు గమనించాలని కోరుతున్నాము:

ప్రచురణకు అంగీకరించని పక్షంలో తిరిగిపంపేనిమిత్తం స్టాంపులు అతికించిన చిరునామాఉన్న కవర్లు వాటితోబాటు పంపడం ఆవశ్యకం. లేకపోతే వాటిని తిరిగి రచయితలకు పంపడం సాధ్యం కాదు. ఏమైనా త్రిప్పిపంపిన రచనలు చేరేటట్లు చూడవలసిన బాధ్యత సంపాదకులది కాదు.

ప్రచురణకు అంగీకరించిన సందర్భంలో ముందుగా ఆసంగతి రచయితలకు తెలియపరచడం జరుగుతుంది.

ఏ సందర్భంలోను రచనలు మున్నగు వాటి విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడం సాధ్యంకాదు.

రచనలు మున్నగువాటినిగురించి సంపాదకుల అభిప్రాయాలు తెలియపరచడం జరుగదు. —సంపాదకుడు

# మొదటి బహుమతి కార్టూన్



"కొంతమందికి అరసున్నాలు కూడా వచ్చాయి నాన్నా."

చిత్రకారిణి: కుమారి ఎమ్. సరోజిని.

వాళ్లు ఆ దేవతను శమీపించి, కళ్లుమూసి కొని నమస్కరించారు! చెల్లమ్మ అంత భక్తితో ఎప్పుడూ గంగమ్మకు మ్రొక్కలేదు!

తరువాత చెల్లమ్మ కుమార్‌ని కొస ముందుకు తీసికొనివెళ్ళి "ఈ ముగ్గునే గంగమ్మముగ్గంటారు! వచ్చే పున్నమికి ఇక్కడ పెద్దపండుగ చేస్తాము" అన్నది.

కుమార్ ఆమె కన్నుల్లోనికి చూస్తు వింటున్నాడు!

"రండి వెళదాం" అన్నది చెల్లమ్మ!

ఇదరు పల్లె చేరేటప్పటికి...వెన్నెల కాస్తోంది.

కుమార్ భోజనము చేసి, గుడారముముందు మంచం వేయించుకొని, పడుకొన్నాడు! మామిడిచెట్టు నీడ, వెన్నెల్లో స్పష్టంగా, కనిపిస్తోంది! ఆ నీడను పరికిస్తూ, కుమార్ చెల్లమ్మనుగురించి ఆలోచిస్తున్నాడు. ఆమెలో మంచి ఆకర్షణ అందంవున్నాయి! ఆ అమాయకముతో మెరిసే కన్నుల్లోని కాంతే...కుమార్‌ని ఎక్కువగా ఆకర్షించింది.

నాగరికతా ప్రపంచానికి దూరంగా, ప్రశాంతమైన మన్యంలో...అమాయకంగా వర్ధిల్లుతోన్న చెల్లమ్మను చూచిన మొదటి క్షణంనించీ, అతని మనస్సులో ఒక గొప్ప ఆకర్షణ రేగింది! దాని పర్యవసాన మేమౌతుందోగాని, అతను ఆమె — చాల తొందరగా సన్నిహితులయ్యారు! తలచుకొంటే కుమార్ నమ్మలేకుండా వున్నారు!

అకస్మాత్తుగా, అతని ఆలోచన కంతరాయం కలిగింది...పల్లెలో...ఒకమూల ఆడవాళ్ళమధ్య కజ్జా రేగింది!

"నీ కాలు పురిటిక...నీ కళ్ళల్లో ఏదుపంది ముళ్ళతో పొడవ..." అంటు తిటుతోంది ఒక స్త్రీ.

దానికి జవాబుగా "నిన్ను కణుసు... కొమ్ముతో వేయ...చిరుత పులి నీ గ్రుడ్లు పీక..."

"నీ మగవాడు పులి వేటలో...పులినోట పడ...! నిన్ను దుప్పి పోతు కొమ్ముతో దూయ."

అలా వాళ్ళల్లో వాళ్ళు తిట్టుకొంటున్నారు...!

నెమ్మదిగా పల్లె మాటుమణిగింది! అతని ఆలోచనలు మాత్రంసాగి పోతు నేవున్నాయి! అడవినించి తిరిగివస్తున్నప్పుడు, కుమార్ ఆమెను రాత్రికి కలుసుకోమని కోరాడు! ఆమె తల ఊగించింది! ఇప్పటి కామె వచ్చే వేళయ్యింది! అతనిలో ఏదో తీవ్రమైన, ఆవేశం ఓర్చుకోలేని తనపుట కాంతి, పెరిగి పోతోంది!

కాస దూరంలో కోగిరెడ్డి గుడిసె వెన్నెల్లో స్పష్టంగా కనిపిస్తోంది! [illegible] కదిలింది! ఒకరూపం బైటికి వచ్చింది! ఆ రూపమే చెల్లమ్మ అని కుమార్ కు తెలుసు! అతనిగుండె వేగంగా కొట్టుకో సాగింది!

కుమార్ లేచి, ఆమె కెదురువెళ్ళాడు! ఇద్దరు కలిసి మౌనంగా, అడవివైపు బయలు దేరారు! వాళ్ళ మనస్సులలో రేగుతున్న భావాల్ని విడదీయడం కష్టం! ఇద్దరు కశాంపుని వెన్నెల్లో, అడివి నడిచి, తొల్పేరు ఇసుకతిన్నెలు చేరుకొన్నారు!

అక్కడే ఆ తెల్లని ఇసుకమీద, చందమామ వెన్నెల్లో చెల్లమ్మ తొలిసారిగా తన కన్యాత్వం కోల్పోయింది! ఐతే మళ్ళీ వచ్చే గంగమ్మ పండగలోపునే వచ్చి తనను పెండ్లి చేసికొంటానని కుమార్‌తో బాస చేయించింది! కుమార్ వనదేవతలు - గంగమ్మతల్లి సాక్షిగా వాగ్దానంచేశాడు! ఆమె పరవశంతో అతని కౌగిల్లో కరిగిపోయింది.

చందమామ వాలిపోయాడు! వేకువ ఝాము దగ్గరపడింది! ఇద్దరు లేచి, గ్రామానికి బయలుదేరారు!

అడవి దాటుతుండగా, చెల్లమ్మ, "మీరు అన్నమాట తప్పితే ఏమౌతుందో తెలుసునా?" అన్నది.

"ఏమౌతుంది?" అన్నాడు కుమార్ పరిహాసంగా!

"ఆ పున్నమినాటి రాత్రి గంగమ్మ పండుగలో నా శవం తేలుతుంది!" అన్నది.

కుమార్ ఆమెను దగ్గరకు తీసుకొని "ఛా! అలాంటి మాట లనకూడదు! నేను అన్న మాట తప్పను!" అన్నాడు!

ఆమె మాట్లాడలేదు! వెన్నెల్లో ఆమె అతని ముఖంలోని భావాన్ని గుర్తించలేక పోయింది! ఆ అమాయకురాలు ఇద్దరిమధ్య వున్న తారతమ్యాలు ఊహించలేకపోయింది!


తెల్లవారింది! చెల్లమ్మ ఇప్పుడూ పని దానికి వెళ్ళలేదు! రాత్రి అనందంనించి ఆమెకు మెలకువ వచ్చింది.

కుమార్ ప్రభాతాన్నే నిద్రలేచాడు! రాత్రంతా అతనికి కలలావుంది! మధురమైన కల! ఆ మాధుర్యాలలోనించి తేరుకొని వాస్తవానికి వచ్చాడు! డ్రైవరును పిలిచి, ఆఫీసు ఫైల్సు తెప్పించాడు!

"అయ్యా! పెత్తనదారు కూతురు కాఫీ తెచ్చిందండి!" అన్న డ్రైవరు మాటలకు, కుమార్ తలెత్తి చెల్లమ్మను చూశాడు! ఆమె సిగ్గుతో... చిరునవ్వుతో ... కాఫీ అందించింది! ఆ ముఖంలోని క్రొంగ్రొత్త ఆనందం, అందం అతని మనస్సుని గిలిగింతలు పెట్టాయి!

చెల్లమ్మకు, కాఫీచేయడం నేర్పా [illegible]

ఇండియాలో గత 50 ఏండ్లుగా
గృహ పారిశ్రామిక వాడుకలో
విశేష ఆదరణ పొందుచున్న




షాలిమార్ వుడ్‌కోట్
తయారుగానున్న పెయింట్
కఱ్ఱ సామానుకు లోపల, బయట వేయుటకు చిరిచిపోవారక దీర్ఘకాలం ఉండును.
స్టీల్ సామగ్రికి షాలిమార్ స్టీల్ కోట్‌ను వాడండి.

షాలిమార్ లస్ట్రోల్
అల్యూమినియం పెయింట్
అతి శీతోష్ణ మార్పులకు ఉపరిభాగం పగుళ్లు వేయకుండా, పొట్టులా రాలకుండా వడి పెక్కకుండా కాపాడును.

be BRIGHT - say SHALIMAR PAINT

SHALIMAR PAINT, COLOUR & VARNISH CO., PRIVATE LTD.
Calcutta - Bombay - Madras - New Delhi - Kanpur
( బర్మా, సిలోన్‌లకు ఎగుమతిదార్లు )

JWTSPW. 544 TEL.



తెలుసుకొని బాగుపడండి

దాంపత్యసుఖాలు అనుభవించుచుకూడ, పిల్లలుపుట్టకుండా ప్రపంచంలో అనేక దేశాలలో ప్రముఖ డాక్టర్లు నిరూపించిన, నవీనమైన 60 మార్గాలు గల్గిన సంతానము అనే తెలుగు పుస్తకం పునర్ముద్రణయి విడుదలయింది. ఇందులో అవసరం లేనపుడు గర్భం రాకుండా చేసే 60 మార్గాలు, సుఖప్రసవానికి గర్భిణీలు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, పసిబిడ్డలను పుష్టిగా, ఆరోగ్యంగా పెద్ద ఖర్చులేకుండా పెంచేమార్గాలు బొమ్మలతో సహా ఉన్నాయి. రచన ఎ. యస్. మూర్తి, యం. ఏ. సంసార సమస్యలు తీర్చటానికి ఆధారపడతగిన పుస్తకరాజము. ఈ అద్భుతగ్రంథాన్ని మీరు చదివితీరాలి. వెల రు. 8-50 పోస్టుఖర్చులు ఉచితం. "మూర్తి & వినాయకం" 83 పిటర్సురోడ్, మద్రాసు-14కు ఉత్తరం వ్రాసిన వెంటనే మీకు వి. పి. పోష్టుద్వారా పంపబడును. SWASTIK


# ఔను

యదు! ఐనప్పటికీ ఆమెకు, అతనికి కాఫీ చేసి ఇవ్వాలనిపించింది. స్త్రీకి పురుషుడి, సౌఖ్యాలను, కూర్చాలనే ఆసక్తి ఆత్మలో నించి పొంగివచ్చే ఆదేశం!

చెల్లమ్మ డ్రైవరును అడిగి, పంచదార, కాఫీపొడి తీసికొన్నది! స్వయంగా ఆవు పాలు పితికింది! గిన్నె తెల్లగా తోమి, నీళ్లు కాచి, అందులో కాఫీపొడివేసి డికాక్షను తీసింది! పాలు పొయిమీదపెట్టి డికాక్షను వడకట్టి ... పాలుకాగిన తరువాత ... కాఫీ తయారుచేసి పంచదార వేసింది! ఆమెకు తెలియక పాలు ఎక్కువపోసింది!

పాలు ఎక్కువయినా, కాఫీ రుచిగానే వుంది! కుమార్ కాఫీ మెచ్చుకొంటుంటే ఆమె మురిసిపోయింది.

* * *

మా రాయగూడెం వెళ్ళిన 'పార్టీ' మధ్యాహ్నం మూడుగంటలకు తిరిగివచ్చారు. ఒకగంట విశ్రాంతి తీసికొన్న తరువాత టీ త్రాగి అందరు సర్దుకొని బయలుదేరారు! ఆరాత్రికి వాళ్లు వెంకటాపురం వెళ్ళాలి! భోజనానికి వస్తామని వెంకటాపురం దివాణంగారికి మాట ఇచ్చారు! ఆ రోజుకు ఆగిపొమ్మనమని చెల్లమ్మ కుమార్‌ని మౌనంగా వేడుకొన్నది! కాని ఫలితము లేకపోయినది. జీపు నడుపుతూ కుమార్ చెల్లమ్మనుగురించే ఆలోచిస్తున్నాడు.

మరునాడు ప్రొద్దున్న చెల్లమ్మ ఇప్పపూవు ఏరుకొంటోంది! ఆమె మనస్సంతా, ఏదో తెలియని వేదనతో నిండిపోయింది. తనెంతగా వేడుకొన్నా కుమార్ ఆగకుండా వెళ్ళిపోయాడు ... ఆయన కెన్ని పనులున్నాయో ఏమో! లేకపోతే ... ఆయన తప్పకుండా ఆగిపోయివుండును! ఆమెకు, తనమీదా, ఆయనమీద సమానమైన జాలి కలిగి నవ్వుకొన్నది...తరువాత ... అకస్మాత్తుగా ఇప్పపూవు ఏరడం మానివేసి, రాత్రి తాము కలుసుకొన్న తాల్పేరు, ఇసుకతిన్నెల వైపు పరుగెత్తింది ... ఆ తెల్లని ఇసుకలో, రాత్రిజాడలు చూచుకొని ... సిగ్గుతోను ... ఆనందంతోను...మురిసిపోయింది.

తరువాత ప్రతిరోజూ...ఆమె 'అజాడలు' చూడ్డానికి వెళ్ళేది. కాని ఒకనాడు సాయంకాలము పెద్ద గాలివానవచ్చి మధురమైన ఆ చిహ్నాల్ని చెరిపివేసింది! మరునాడు చెల్లమ్మ వెళ్ళిచూస్తే...నున్నని ఇసుకతిన్నె కనిపించింది! ఆమెకు దుఃఖము పొంగి వచ్చింది. చాలాసేపు ఆమె వెక్కి వెక్కి ఏడ్చింది!

వేసవి వెళ్ళిపోయింది! వర్షాకాలము

వచ్చింది! తాల్పేరు వరదలతో పొంగి పారు తోంది. చెల్లమ్మ ఆ ఏటిగట్టుమీద నిల్చొని నీళ్ళల్లో మునిగిపోయిన మధురస్మృతులను తలుచుకొంటోంది!

*      *      *

వెన్నెల కాస్తోంది! చల్లని పైరుగాలి వీస్తోంది! పాపికొండల మీద వున్న రావి గూడెం ఫారెస్టుబంగాళాముందు కుర్చీలు వేయించుకొని, కుమార్ అతనితోటి ఉద్యో గులు కబుర్లు చెప్పకొంటున్నారు!

కొండలమధ్య చిన్న గుట్టమీద రావి గూడెం ఫారెస్టు బంగాళా కట్టారు! ఆ బంగళాలో కూర్చుంటే కొండలమధ్యను చిక్కబడిపోయినట్లనిపిస్తుంది! కుమార్ తనజట్టుతో రెండు రోజులనించీ ఆ బంగా ళాలో మకాంచేసి చుట్టుపట్ల గ్రామాల్లో సూదిమందు వేస్తున్నాడు!

కొండల దిగువనున్న కొరుటూరుకు వెళు తున్న ఫారెస్టుగార్డు, బంగాళాలో లైట్లు చూచి అక్కడికి వచ్చాడు! రాజా ఆ ఆగంతుకుడ్ని ప్రశ్నించి వివరాలు తెలుసు కొని "ఇంత రాత్రివేళ ఇంకేమి వెళతావులే! భోజనంచేసి ఇక్కడే పడుకో, ప్రొద్దున్నే లేచి వెళ్ళవచ్చును" అన్నాడు.

ఫారెస్టుగార్డు కృతజ్ఞతతో అంగీకరిం చాడు!

రాజు వంటవాడిని పిలిచి, గార్డుకు భోజ నం పెట్టమని ఆదేశించాడు! వాళ్ళిద్దరు వంట శాలవైపు వెళ్ళిపోయారు!

మళ్ళీ అందరు కబుర్లుచెప్పకోవడం ఆరం భించారు! కోయవాళ్ళ, ఆచార వ్యవహా రాలు, నీతినియమాలు, మొదలైన విషయా లనుగురించే కబుర్లు చెప్పకొంటున్నారు! పరిసరప్రదేశాల ప్రాబల్యం మానవుల మన స్సులమీద ఎక్కువగా పనిచేస్తుంది.


"అయ్యగారు, నేనో జరిగినకథ మనవి చేస్తాను వింటారా?" గార్డు మాటలు విని అంతా అతనివైపు చూశారు! భోజనంచేసి ఎప్పుడువచ్చాడోగాని, వరండా మెట్లమీద కూర్చొని వున్నాడు!

"చెప్పవోయి వింటాను" అన్నాడు రాజా!

గార్డు కొస్త ముసలివాడు! గొంతుక సవ రించుకొని చెప్పడం మొదలుపెట్టాడు!

"తేగడకు పన్నెండుమైళ్ళ దూరంలో కొర్నపల్లె అనే కోయగ్రామం వుంది! నేను చెప్పబోయే కథ ఆవూరిలో నే జరిగింది! ముప్పయి సంవత్సరాల క్రితం మన్యప్రాంతాల లో ఇంతమంది పల్లపువాళ్లు తిరిగేవాళ్లు కాదు. ఇన్ని రహదారులు లేవు.

"కొర్నపల్లెకు మంగిరెడ్డి పెత్తనదారు. అత నే ఆ వూరికి కాస్తో కూస్తో మోతుబరి! ఎవరువచ్చినా అతనింటే బసచేసేవారు. అత నికి ఒక కొడుకు ఒక కూతురు ఇద్దరే సంతా నం. కొడుకుపేరు రామిరెడ్డి, కూతురు పేరు గంగమ్మ. గంగమ్మ చాల చక్కనిది! ఆమెను కోయకన్నె అంటే ఎవరూ నమ్మలేరు. ఐతే ఆమె కట్టుబొట్టు అంతా కోయతీరే పల్లెలోని వయసువచ్చిన యువకులంతా ఆమె చిరు నవ్వుకోసం చిరుమాపుకోసం తపించేవారు కానీ "మెకు చంద్రం అంటే ప్రాణం. చం ద్రానిది దుస్సుగూడెం. అతని తాతతండ్రుల నాటినించీ కోయపల్లెల్లో చిల్లర వ్యాపారం

*రాబిన్ అల్ట్రామెరైన్ నీలిమందుకు బహుళ ప్రచారంలో గల పేరు

అట్లాంటిస్ (ఈస్ట్) లిమిటెడ్ (ఇంగ్లండులో స్థాపితము)

ARBC-1 T8

చంద్రం వ్యాపారం మీద వచ్చినప్పుడల్లా, మంగిరెడ్డి ఇంట్లో బసచేసేవాడు. చంద్రానికి గంగమ్మకు స్నేహం, అతను వారింట బసచేయుటవల్లనే వృద్ధి అయింది. అలా వాళ్ళ స్నేహాన్ని ప్రేమగా రూపొందించుకొన్నారు" గార్డు కథ చెప్పడం ఆపి చుట్ట వెలిగించుకొన్నాడు. అందరు కథదీక్షగా వింటున్నారు. కుమార్ మనస్సులో ఏదో రింగుమన్నది ఏదో సంచలనం మొదలయ్యింది. గార్డు మళ్ళి మొదలుపెట్టాడు, "కొర్నపల్లెకు దగ్గరలో పెట్లమడుగువుంది. అది ఒక కొండకాలువవల్ల ఏర్పడినది! ఆ మడుగు ప్రక్కనే ఒక గుట్ట వున్నది. ఆ గుట్టమీద కూర్చుంటే చుట్టు చక్కని దృశ్యం ప్రత్యక్షమౌతుంది. చంద్రం గంగమ్మ ఆగుట్టమీద గంటల తరబడి గడిపేవారు!

క్రమక్రమంగా వాళ్ల సంగతి గ్రామంలో వెల్లడికి కారణమైంది. గ్రామస్తులు మంగిరెడ్డిమీద వత్తిడి తెచ్చారు! అందుకు ఫలితంగా ఒక రోజున కులపెద్దల సమావేశం ఏర్పాటైంది! చంద్రాన్ని గంగమ్మను వాళ్ల రహస్య సమావేశాలనుగురించి ప్రశ్నించారు! వాళ్లు దాచకుండా వున్నదున్నట్లు పెద్దలకు విన్నవించారు! పెద్దలు ఆలోచించి, చంద్రాన్ని గంగమ్మను పెళ్లి చేసికోవాలని తీర్మానించారు. వాళ్ల కులాచారము ప్రకారము గంగమ్మకు వంద రూపాయలు 'తప్పు' వేశారు. చంద్రం గంగమ్మ తరుపున 'తప్పు' చెల్లించి ఆమెను పెళ్లిచేసికొంటానని పెద్దలకు మాట ఇచ్చాడు! గంగమ్మ పొంగిపోయింది! మంగిరెడ్డి మనస్సు కుదుటబడింది!


సంవత్సరాది వున్న మిగాడు పెళ్లికి ముహూర్తం ఏర్పాటుచేశారు! ఆనాటికి తరలివస్తానని, చంద్రం కొయరు మామతో చెప్పి ఆ మరునాడు దుమ్ముగూడెం వెళ్లిపోయాడు!

ఆ రోజు రాత్రే చంద్రానికి గంగమ్మకు పెళ్లి! కొర్నపల్లె గ్రామమంతా చాల సందడిగా వున్నది! చుట్టుపట్ల గ్రామాలనించి చుట్టాలు చాలమంది వస్తున్నారు! వచ్చినవాళ్లు కులాచారం ప్రకారం...కోయో, కండో, గింజలో, పప్పులో ఏదో ఒకటి తెస్తున్నారు!

మంగిరెడ్డి పెళ్లి ఏర్పాట్లు చాల ఉత్సాహంగా చేస్తున్నాడు;

ఐతే వారెడు ప్రొద్దెక్కినా చంద్రం జాడ ఎక్కడా లేదు! అసలు అతను రాత్రే రావలసిన మాట! మంగిరెడ్డి ఇద్దరు మనుష్యుల్ని ఎదురు పంపాడు.

అన్నాల వేళైంది! పెళ్లి వారింకా రాలేదు. ఎదురు వెళ్లినవాళ్లు తిరిగి రాలేదు! చుట్టాల భోజనాలయ్యేప్పటికి ప్రొద్దు వాలిపోయింది!



చిత్రకారుడు: శ్రీ ఎ. నారాయణస్వామి.

గంగమ్మ ఆటవికుల సాంప్రదాయం ప్రకారం అలంకరించబడి గదిలో కూర్చొన్నది. చంద్రం రాకపోవడానికి గల కారణం ఆమెకూడా ఊహించలేకపోతోంది. ఆలస్యమౌతున్న కొలదీ ఆమెలో ఆత్రుత హెచ్చుతోంది!

చంద్రంకోసం వెళ్లిన మనుష్యులు సంధ్యవేళకు వరదయ్యను వెంటబెట్టుకొనివచ్చారు! వరదయ్య కోయపల్లెల్లో మంచం మిఠాయి అమ్మకొనే చిల్లరవర్తకుడు! అతనిదీ దుమ్ముగూడెమే!

అతను చెప్పిన కబురువిని మంగిరెడ్డి నిలువునా కూలబడ్డాడు! "బాబు చంద్రం ఇంక రాడు! మీ అమ్మాయిని పెళ్లిచేసికోవడం అతని పెద్దలకు ఇష్టంలేదు! అతన్ని బలవంతాన్న దిగువుకి తీసుకపోయారు..." అన్నాడు.

అందరూ ఆశ్చర్యపడ్డారు! "పల్లపువాడిని నమ్మకూడదు" అన్నారు. సాధారణంగా కోయవాళ్ళలో ఏ పెళ్లి అలా ఆగిపోదు! అప్పుడేమిచేయాలనే ప్రశ్న వచ్చింది! అంత ప్రయత్నము వృథాకావలసినదేనా!

"గంగమ్మను నేను చేసికొంటా మంగిరెడ్డిమామా" అన్నాడు సోమిరెడ్డి! సోమి

(47-వ పేజీ చూడండి)

శర్మ ఉలిక్కి పడ్డాడు. రోజూ రోడ్డు మీద ఎంతగా ఏడిపిస్తున్నా ఆ అమ్మాయినే ఇక్కడ ఇలా చూడవలసివస్తుందని అనుకో లేదు!

ఎంత పాడుతున్నా అతనికి ఏదో భయంగా ఉంది. కొంపతీసి తనా అమ్మాయి వెంట పడటం — జడ అల్లటం వగైరా చెప్పిందంటే ఇంక తన పరువు నిలుస్తుందీ?

వసంతమటుకు ముసిముసి నవ్వులతో పెద్ద వాళ్ల ప్రశ్నలకి సమాధానా లిచ్చింది.

* * *

"ఏరా శర్మా, బావుందా అమ్మాయి? అన్నట్టు మీ క్లాసుమేటేగా!"

"బాగానే ఉంది కాని నేను చేసుకో నండి!"

ఆ అమ్మాయిని తను ఇన్నిసార్లు ఏడిపించాక తన్ని చేసుకునేందుకు ఒప్పుకోదు అన్న నమ్మకంతో — తను వెలితి పడటం ఇష్టం లేక అనేశాడు.

"అదేం ఖర్మరా! బంగారంలాంటి పిల్ల. చదువు, ఆస్తి అన్నీ ఉన్నాయి!" విస్తుపోయారు మాజిస్ట్రేటుగారు.

"ఎందుకో నాకే తెలియదు. నేను చేసుకోను. అంతే" గొంతు గద్గదికమైంది — వసంత తనని కాదంటున్నందుకు.

"అయితే ఇప్పుడెలాగ? తాంబూలాలు కూడా పుచ్చుకున్నానే — నీమీద నమ్మకముంచి?"

"అంటే?" అర్థంకాక అడిగాడు శర్మ.

"తథాస్తు అనుకోవటం కూడా అయిపోయింది!"

"అయితే...ఆ అమ్మాయి ఒప్పుకుందా?" ఆదుర్దాగా అడిగాడు...

"వెంటనే ఒప్పుకుంది. పైగా యిదివరకే నిన్ను ఎరుగున్నానని చెప్పిందికూడా!"

గతుక్కుమన్నాడు శర్మ.

"...ఇంకేమన్నా చెప్పిందా?"

ఆయన నవ్వారు. "ఇంతకీ నీకిష్టమేనా?"

"మీ యిష్టం" హుషారుగా ఈలేసుకుంటూ ఊరిమీద పడ్డాడు.

* * *

"నిజంగా వసంతా, ఆడదాని మనస్సు గ్రహించడం చాలా కష్టం."

"మీరు బాగానే గ్రహించారుగా! అది సరే కానీండి — మా అమ్మ పోయినప్పటినుంచి జడ వేసే దిక్కులేక నానా యాతన పడి పోయానంటే నమ్మండి ... ఇహామీదట నిశ్చింత."

"ఏం?"

"మీరున్నారుగా!" అంది గోముగా వసంత.

"అమ్మ బాబోయ్! ఆ గాయం వారం రోజులదాకా మానలేదుగా!" అంటూభయంగా నవ్వుతూ ఆమెవంక చూశాడు.

నవ్వుతూ అతని చేతిని వసంత నిమురుతుంటే ఆమెను దగ్గరకు తీసుకున్నాడు శర్మ.

(89-వ పేజీ తరువాయి)

రెడ్డి, మంగిరెడ్డికి వేలువిడిచిన మేనల్లుడు!

అతనిమాటలు విన్నాక మంగిరెడ్డికి ప్రాణం లేచివచ్చింది!...ఈ సంగతి కూతురుకు చెప్పడానికి మంగిరెడ్డి ఇంట్లోకివెళ్ళాడు! లోపల గంగమ్మ కనిపించలేదు! ఇల్లంతా వెదికారు...ఆమె కనిపించలేదు!

మంగిరెడ్డి నెత్తినోరుకొట్టుకొన్నాడు!

ఆ రాత్రంతా ఆమెకోసం వెదుకుతూనే వున్నారు...కానీ ఫలితము లేకపోయింది! మరునాడు సాయంకాలము వేటలమడుగులో గంగమ్మశవం తేలింది. ఆమె పెళ్లికూతురులానే వుంది! ఊరందరు ఆమెను చూచి కళ్లనీళ్లు పెట్టుకొన్నారు. అక్కడనే ఆ గుట్టమీదే ఆమెను పూడ్చిపెట్టారు! ఆమె దేవతై వెలిసింది... రెండు నెలల అనంతరం చంద్రం శవం ఆ మడుగులోనే తేలింది! అతన్ని కూడా గంగమ్మ సమాధి ప్రక్కనె పూడ్చిపెట్టారు! ఆ ప్రేమికులగాథ అలా సమాప్తమైంది!

(ప్లీడరు కూతురు, తండ్రితో బీచిలో)—నాన్నా ఆఖూనీకేసు వాళ్ళు ఇప్పుడొచ్చి మనల్ని ఖూనీచేస్తే...................

తండ్రి—దానికేం భయం తల్లీ! తరువాత కేసు పెడదాం లే!

అప్పటినించీ వేటమడుగును, గంగమ్మమడుగంటారు! ఆమె చనిపోయిన పున్నమిరోజున అక్కడ ఏటేటా పెద్దపండుగ చేస్తారు! రేపే గంగమ్మ పున్నమి! ఆమె చాల చల్లని తల్లి!" గార్డు కథ ముగించి ఆవలించి, చిటికె వేశాడు!

కుమార్ అకస్మాత్తుగా లేచి, బంగళాలోనికి వెళ్ళి బట్టలు మార్చుకొనివచ్చి

"డ్రైవర్ జీపులో ఎంత పెట్రోలు వున్నది" అన్నాడు!

"టాంకునిండా వుందిసార్" అన్నాడు డ్రైవరు.

"నీ సామాను, నా సామాను, ఐదు నిమిషాల్లో జీపులో పెట్టు" అని, రాజుతో "నేను ఆకస్మికంగా ఒకచోటికి వెళుతున్నాను. తెల్లవారి మీరంతా లారీమీద కొరుటూరువెళ్లి, లాంచీమీద హెడ్‌క్వార్టర్సుకు వెళ్లండి! శ్రమ కలిగిస్తున్నందుకు ఏమీ అనుకోవద్దు! వివరాలు నేను వచ్చాక చెబుతాను!" అన్నాడు.

రాజు మాట్లాడలేదు!

ఐదు నిమిషాల తరువాత జీపు బయలుదేరింది. కుమార్ డ్రైవ్ చేస్తున్నాడు ఎంత వేగంగా నడపడానికి ప్రయత్నించినా, కన్నాపురం చేరుకొనేటప్పటికి తెల్లవారిపోయింది. గుమ్మూరు చేరుకొనేటప్పటికి పదిన్నర అయ్యింది. జీపు గోదావరినది దాటించడానికి చాల ఆలస్యమైంది. కుమార్ భద్రాచలం నించి బయలుదేరేటప్పటికి నాలుగు గంటలైంది. అక్కడికి తేగడ ముప్ఫయి మైళ్లు.

కుమార్ మనస్సంతా చెల్లమ్మమీదే వున్న "అది. పున్నమనాటిరాత్రి గంగమ్మ మడుగులో శవం తేలుతుం!" ఆ మాటలే అతని మనస్సులో మారుమ్రోగుతున్నాయి. ఆమెను తను ప్రేమించాడు. ఆమె లేకపోతే తనజీవితం వృధా. ఇన్నాళ్లు అతనిలో అజ్ఞాతంగా వున్న భావాలు మేల్కొన్నాయి!

గంటకు యాభైమైళ్ల వేగంతో వెళుతోంది జీపు. డ్రైవరు కాస్తకంగారుపడుతున్నాడు. గుబ్బలమంగి వాగుదాటి సాగిపోతోంది.

ఐదు గంటలవుతుండగా, పెద్ద రోడ్డు నించి, జీపు, కొర్నవల్లి ఫారెస్టు రోడ్డుకి మళ్ళింది. ఆ దారిలో కుమార్ జీపును తొందరగా నడపలేకపోతున్నాడు.

కాలానికి గల విలువ మానవునికి జీవితంలో అప్పుడప్పుడు మాత్రమే తెలిసివస్తుంది.

సూర్యుడు అస్తమిస్తాడనగా, కుమార్ గమ్యస్థానం చేరుకొన్నాడు! జీపులో నించి, క్రిందికి, ఉరికి, గంగమ్మ మడుగువైపుకు పరిగెత్తాడు. ఆత్రుతవల్ల అతనికి ఆయాసం అధికమైంది. గుట్ట ఎక్కి కాస్త దూరంలోని దృశ్యం చూచి కుమార్ స్తంభించిపోయాడు వందగజాల దూరంలో, గంగమ్మ దేవతవైపు ముఖం పెట్టి చెల్లమ్మ నిలబడి వున్నది. ఆమెకు ఇరవై గజాల దూరంలో, గంగమ్మ విగ్రహానికి దగ్గర రెండు చిరుతపులులు కూర్చొనివున్నాయి!

కుమార్ నెమ్మది నెమ్మదిగా, చెల్లమ్మను సమీపించి, ఆమె భుజంమీద చేయివేశాడు! ఆమె త్రుళ్లిపడి, వెనక్కి తిరిగి కుమార్‌ని చూచి "వచ్చారా" అని అతన్ని కౌగిలించుకొన్నది!

ఇద్దరు వాస్తవికానికి వచ్చేటప్పటికి చిరుతపులులు మాయమయ్యాయి!

"చూశారా? గగమ్మ తల్లి మహాత్యం! ఆ చిరుతపులులే అడ్డం రాకపోతే నేనీపాటికి!" కుమార్ ఆమె నోరు మూసేశాడు!

సమయానికి ఆ ఫారెస్టు గార్డు దేవుడిలా వచ్చి, ఆ కథ చెప్పి తనని మేల్కొల్పక పోయినట్లయితే...ఆ వూహను మనస్సులోనే అణుచుకొని "ఔను గంగమ్మ చాల చల్లని తల్లి" అన్నాడు!

అప్పుడే గ్రామంలోనించి డోళ్ళ మ్రోత వినిపిస్తోంది!

"అదిగో పండుగ బాజాలు...వెన్నెల రాగానే సంబరం బయలుదేరింది" అన్నది చెల్లమ్మ!